మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 6 జూన్ 2024 పేజీలు 8

# ఓడినా పాలమూరు ప్రగతికి కృషి

## - సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ బరిలో బిఆర్‌యస్, బిజెపి అక్రమ బంధంతో పుట్టిన గెలుపే తప్పా మరొకటి కాదు అని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు డా॥ వంశీచంద్‌రెడ్డి అన్నారు. నైతికంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే ఫర్ణికా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాస్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జడ్‌పి చైర్మన్ స్వర్ణ సుధాకర్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌లతో కలిసి చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎంపిగా గెలువపోయినా ప్రజా జీవితంలో సేవ చేసేందుకు తాను ముందుంటాను అని ముఖ్యంగా పాలమూరు జిల్లా ప్రగతికోసం తనవంతు కృషి చేస్తాను అన్నారు. మానిఫేస్టోలో రూపొందించిన హామీలను అమలు చేసేలా ప్రయత్నిస్తాను అని అన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా 5 నెలలు కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## : ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ మే నెలలో అందిన 05 పిటిషన్లో రెండు పెట్టీ కేసులు, మిగితవి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, 15 అవగాహన కార్యక్రమాలు, 60 హాట్స్పాట్ చేసినట్లు వివరాలను వెల్లడించారు.



- నకిలీ విత్తనాలపై స్పందించని వ్యవసాయ, పోలీస్ శాఖలు ?
- కలెక్టర్, ఎస్పీలు రివ్యూలు పెడుతుంటే పెద్దమండడి అధికారులు ఏం చేస్తున్నారు?
- మండలంలో నకిలీ విత్తనాలను డోర్ డెలివరీ చేస్తున్న కంపెనీల ఏజెంట్లు ?

# పెద్దమండడిలో వ్యవసాయశాఖ ఉందా.. ఉంటే పనిచేస్తుందా..!

**పెద్దమండడి, మేజర్‌న్యూస్:** పంటల సీజన్ మొదలైంది. నకిలీ విత్తనాలను, ఫర్టిలైజర్లతో రైతులు మోసపోకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు రివ్యూలు పెట్టి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి నకిలీ విత్తనాలతో మోసపోకుండా రైతులను చైతన్యపరుస్తున్నప్పటికీ పెద్దమండడి మండలంలో మాత్రం వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు నిద్రావస్థలో ఉన్నట్లు తెలుస్తుంది. పెద్దమండడి మండలంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కొందరు దళారులు గుట్టుగా నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు సమాచారం. కొందమంది రైతులకు కంపెనీ ఏజెంట్లు నేరుగా విత్తనాలను డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నకిలీ విత్తనాలు,

మిగతా 2లో

**రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం..**
గ్రామాల్లో నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేస్తున్నామని ఎంఏవో సైదులు, ఎస్ఐ శివకుమార్‌లు తెలిపారు.
**- ఎస్ఐ శివకుమార్, ఎంఏవో సైదులు**

# త్వరలోనే అన్ని హంగులతో మెడికల్ కాలేజీ

## - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో త్వరలోనే అన్ని హంగులతో.. పరికరాలతో మెడికల్ కాలేజి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం పరిశీలించ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేశారన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గద్వాల జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు చేసుకోవడం జరిగిందని, దాదాపుగా మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. ఈ సంవత్సరం మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు త్వరలోనే ప్రారంభం రావడం జరుగుతుందని, తరగతులు కూడా ప్రారంభించి మెడికల్



# ప్రజలకు ఉచిత వైద్యం విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - త్వరలో ఆసుపత్రిలో సీటి స్కాన్ కానీ ఏర్పాటు చేస్తాం
## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఉచిత సర్జికల్ క్యాంపు ను ప్రారంభించడం జరిగిందని 5,6 తేదీలలో నిర్వహించే ఉచిత సర్జికల్ క్యాంపులో ఆపరేషన్ చేయించుకునేం దుకు ముందుగానే రిజిస్టర్ చేయించు కున్నారని, బుధవారం రోజు 60 నుంచి 80 మందికి ఆపరేషన్ నిర్వహించాలని టార్గెట్ పెట్టుకున్నామని, ఆసుపత్రిలో అన్ని వసతులు బ్లడ్ బ్యాంక్, ఐసియు ఏర్పాట్లు చేయడం జరిగిందని, త్వరలోనే సిటీ స్కాన్ కూడా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద ఆసుపత్రి ఇదేనని ఈ రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన సర్జికల్ క్యాంపులో మేజర్ ఆపరేషన్లు కు అవసరమైతే హైదరాబాద్ గాంధీ ఉస్మానియా నీమ్స్ ఆసుపత్రులకు తరలించి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని అన్నారు.ఈ సర్జికల్ క్యాంపులో దాదాపు 20 మంది పారామెడికల్ సిబ్బంది డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ మహేష్,థియేటర్ అసిస్టెంట్ స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారని, ఇలాంటి క్యాంపులో అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో ఆరు నెలలకు ఒకసారి నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. ప్రజలకు వైద్యం విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.

# వ్యవసాయ శాఖ ఉందా... ఉంటే పని చేస్తుందా..

(మొదటి పేజీ తరువాయి)

ఎరువులపై టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినప్పటికీ పెద్దమందడి మండలంలో ఏ రైతును పలకరించినా టోల్ ఫ్రీ నంబర్ ఊసే లేదు. మండలంలో ఆరు మంది ఏఈవోలు, ఆరు క్లస్టర్లలో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో మండలానికి ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారి ఉన్నప్పటికీ ప్రస్తుతం మరో ఉమ్మడి జిల్లా నుంచి వ్యవసాయ శాఖ అధికారి విధుల్లో చేరినప్పటికీ అటు రైతులకు, ఇటు మీడియాకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేరని విమర్శలు ఉన్నాయి. మండలంలో చాలా గ్రామాలలో పత్తి, కందులు, వరి విత్తనాలను ప్రైవేటు వాహనాలలో తరలించి నేరుగా రైతులకు విక్రయిస్తున్న ప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తుంది.

## త్వరలోనే అన్ని హంగులతో మెడికల్ కాలేజీ

(మొదటి పేజీ తరువాయి)




విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా అందు బాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల్ , ఎంపీపీ విజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంగడి బసవరాజ్, మహబూబ్, నవీన్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మధు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలం చెన్నూరు గ్రామ శివారులో అక్రమంగా ఫిల్టర్ ఇసుక తరలిస్తుండగా నాలుగు ట్రాక్టర్లు ల ఓనరు లు జెసిబి ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి చెన్నూరు గ్రామ శివారులో జెసిబి సహాయంతో మట్టిని తీసి ఫిల్టర్ ఇసుక తయారుచేసి ట్రాక్టర్లతో తరలిస్తుండగా గోపాల్పేటకు చెందిన ఎ రమేష్ మంగ దొడ్డి బాలస్వామి ఎం మహేష్ చెన్నూరు గ్రామానికి చెందిన జి రాములు జెసిబి ఓనర్ ఆపరేటర్ ఎం వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు

## వైద్య విద్యలో మెరిసిన సంకాపురం ఆణిముత్యం



**ఐజ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంకాపురం గ్రామానికి చెందిన కుర్వ లింగన్న కుమారుడు కె వేణుగోపాల్ మెడిసిన్‌లో సీటు సాదించటంతో పలువురు అభినందిస్తున్నారు. మంగళవారం విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 720 మార్కులకు గాను 621 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. వైద్య విద్యలో మంచి ర్యాంక్ సాధించి, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించిచాడు అందుకుగాను మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ సంకాపురం రాముడు సుజాత దంపతులు కుర్వ,వేణు గోపాల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేణుగోపాల్ ను ఆదర్శంగా తీసుకొని మంచి చదువు చదవాలని అన్నారు ఇలా చదివితేనే తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు వస్తుందని అన్నారు వేణుగోపాల్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలనిఅన్నారు.

## ఎంబిబిఎస్‌కు ఎంపిక పట్ల హర్షం



**వీపనగండ్ల, మేజర్ న్యూస్:** వీపనగండ్లకు చెందిన మాజీ సర్పంచ్ కీ. శే. జోళ్ళు బిచ్చన్న మనవడు జోళ్ళు అఖిల్‌నీట్ పరీక్షలో ప్రతిభ కనబరచి 645మార్కులు సాధించి ఎంబిబిఎస్ విద్యకు ఎంపికయ్యాడు. మారుమూల మండల కేంద్రానికి చెందిన అఖిల్ ఎంబిబిఎస్ విద్య అభ్యసించి పేదలకు వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవలని గ్రామస్తులు ఆకాంక్షస్తున్నారు. సతప్రవర్తనతో విద్యలో రాణించే విధంగా కృషి చేసిన తలిదండ్రులు శ్యామల గంగన్న లను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# పాలమూరులో ఆరోగ్యకరమైన పోటీ

### : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ లోక్‌సభ ఎన్నికలు ఆరోగ్యకరమైన వాతావరణంలో పోటీ జరిగిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ఎంపి డికె అరుణ మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సిజన్ మొదలైందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తీవ్రంగా శ్రమించారు అని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈ జిల్లా అభివృద్ధి కోసం అనేక కమీట్‌మెంట్‌లు తీసుకున్నాము అని ఇందులో కొన్ని గ్రౌండింగ్ అయ్యాయి అని తెలిపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తాము అని తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, యన్‌పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, వినోద్‌కుమార్, జహీర్ అక్తర్, పురుషోత్తం రెడ్డి, సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - తప్పుడు ర్యాంకులను, పర్సంటేజ్ లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం

### - బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ డీఐఈవో, డీఈవో లకు వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మామ్స్ విజన్ హై స్కూల్ లో పదవ తరగతిలో 10/10 రాకున్నా కూడా గత 2019లో ఉన్న స్టూడెంట్‌కి 10/10 వస్తే ఈ అకాడమిక్ సంవత్సరంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు ప్రైవేట్ స్కూళ్లకు , కళాశాలకు ఎటువంటి సంబంధం లేకున్నా కూడా ప్రభుత్వం నుంచి పర్మిషన్ లేకుండా స్కూల్ కు వచ్చిన ర్యాంకులు కరపత్రాలలో ముద్రించకుండా, తప్పుడు ర్యాంకులు ముద్రించి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు కరపత్రాలు ముద్రించి ప్రచారం చేస్తున్న పాఠశాలల, కళాశాలల యాజమానులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# తుర్కలపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీవో వెంకటేష్





**చారకొండ, మేజర్ న్యూస్ :** హరితహారంలో భాగంగా టార్గెట్ ప్రకారం మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని ఎంపీవో వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని తుర్కలపల్లిలో ఎంపీవో వెంకటేష్ నర్సరీ, ఇరిగేషన్ షెడ్లు, వైకుంఠదామం, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీఓ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో రికార్డులను విధిగా నిర్వహించాలని విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకొంటామని అన్నారు. వర్షకాలంలో సిజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహించాలని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటికి నీళ్లు పట్టడం జరిగిందని అన్నారు. నర్సరీల్లో పెరిగిన మొక్కల వేర్లు భూమిలోకి వెళ్లకుం డా గ్రీడింగ్ అండ్ షిఫ్టింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీవో వెంట పంచాయతీ కార్యదర్శి కుర్మయ్య. ఎస్ఏ ఈదమయ్య ఉన్నారు.

# వ్యాక్సినేషన్ ప్రక్రియను 100% పూర్తి చెయ్యాలి

### - జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** వ్యాక్సినేషన్ ప్రక్రియను 100% పూర్తి చెయ్యాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ సూచించారు బుదవారం ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సదగోడు, ఉప్పునుంతల ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది వ్యాక్సిన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సబ్ సెంటర్లలో వ్యాక్సిన్ కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ప్రతి బుదవారం,శనివారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చిన్నారులకు వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని అదేవిధంగా ఆరోగ్య ఉపకేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలని ,వ్యాక్సిన్ నిల్వ చేయు పద్ధతిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తెలిపారు. అదే విధంగా జులై మొదటి వారంలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ 18 సంవత్సరాలు పైబడిన వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఎంపీహెచ్వో కేశవులు, డిఐఓ డాక్టర్ రవికుమార్ ,ఫార్మసిస్ట్ శ్రీనివాసులు , ఎంపీహెచ్ఇఓ మధు నాయక్ ,పిఎన్ హెచ్ జోన్స్ ,ఏఎన్ఎం లక్ష్మి దేవి ,వీణ తదితరులు పాల్గొన్నారు.

## బట్ట సంచులు వినియోగిద్దాం




**జడ్చర్ల మేజర్‌న్యూస్:** బట్టతో తయారు చేసిన చేతి సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడదామని ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి పిలుపునిచ్చారు. ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్ల పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఏ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణ కోసం బాధ్యతగా ఆకుపచ్చని చెట్లను పెంచుదామని కోరారు. అనంతరం బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

## జడ్చర్ల కోర్టులో పర్యావరణ దినోత్సవం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బం దితో కలిసి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్చర్ల జూనియర్ సివిల్ జడ్జి లక్ష్మి, అడిషనల్ కోర్టు న్యాయమూర్తి ముద్దాసిర్, జడ్చర్ల న్యాయవాద సంఘం అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ఇండ్ల ఆవరణలో మొక్కలను నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కూడా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తిరుపతి, మాలిక్ షాకీర్ ,మహేశ్వర్ రెడ్డి లతోపాటు మాజీ అధ్యక్షులు విశ్వేశ్వర్, ప్రస్తుత ఉపాధ్యక్షులు యాదిరెడ్డి, జనరల్ సెక్రెటరి శ్రీనివాసులు, రాములు, భాస్కర్ రెడ్డి, సాహితి రెడ్డి, కోర్టు సిబ్బంది శివకుమార్, మహేష్ యాదయ్య, దివ్య, కైకేయి తదితరులు పాల్గొన్నారు.

## కోనేటి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

### మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**అమ్రాబాద్, మేజర్ న్యూస్ :** ఈ రోజు వెంకటేశ్వర్ల భావి గ్రామంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని విద్యార్థులకు, యువకులకు, మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ ముందు మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పెద్దలయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని సూచించారు. అటవీ శాఖ అధికారి లక్ష్మీకాంతరావు సార్ గారు మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద అటవీ ప్రాంతం మన నల్లమల అని, ప్రపంచంలో 35% ఉండవలసిన అటవీ ప్రాంతం ప్రస్తుతం 24శాతానికి పరిమితమైనదని అందుకుగాను ప్రతి ఒక్కరం మొక్కలు నాటిని వాటిని సంరక్షించినట్లయితే రాబోయే తరాలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తామని లేనియెడల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు స్వప్న.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లతో సమావేశం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశపు హాల్లో బుధవారం మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రధానోపాధ్యాయులు చైర్మన్ ల తో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక చేసిన అన్ని పాఠశాలల యందు ప్రభుత్వ నిబంధనల మేరకు మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు సమీక్షించడం జరిగింది. ఇట్టి మౌలిక వసతులు ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయుటకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్ పి.ఆర్ ఏఈ మణిపాల్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షించుకుందాం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పెరుగుతున్న మానవాళి కనుగుణంగా పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. దీని కనుగుణంగా ప్రతి వ్యక్తి మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని అన్నారు. భూభాగంపై 33 శాతం అడవులు ఉండాలి కానీ మానవ అవసరాలకు అనుగుణంగా అడవుల క్షీణత గురవుతుందని తద్వారా వాతావరణం లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని సకాలంలో వర్షాలు కురవడం లేదని అనావృష్టి సంభవిస్తుందని కావున పౌరులందరూ పర్యావరణాన్ని పరిరక్షించడం తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా మొక్కలను నాటి అడవుల పరిరక్షణ కు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాలలో గాని, ఉద్యోగం చేసే ఆవరణ లోగాని పలు రకాల మొక్కలు నాటడం ద్వారా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని మనసుకు హాయి ఇస్తుందని తద్వార పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు తమ గృహ సముదాయలలో మరియు ఆఫీసు సముదాయాలలో పలు రకాల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి మౌనిక, ఏ పర్వత రెడ్డి ,శ్రీదేవి ,శ్రీనివాస్ రెడ్డి, దేవిక ,కేశవరెడ్డి న్యాయవాదులు పోలీసులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సంరక్షణతోనే మానవ మనుగడ : జిల్లా ఉప వైద్యాధికారి శ్రీదర్ రెడ్డి







**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల పరిధిలోని మైసమ్మ దేవస్థానం అడవి ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పదిలంగా ఉన్నప్పుడే మానవ జీవితానికి మనుగడ ఉంటుందని,పర్యావరణ సమతుల్యం లోపం కారణంగా అంటురోగాలు వ్యాప్తి చెందుతాయని, పర్యావరణం విష కలుషితం కాకుండా ప్లాస్టిక్ నిషేధించాలని, రైతులు తమ పొలాల్లో ఎక్కువగా సేంద్రియ ఎరువులను వాడాలని, వాహన కాలుష్యం తగ్గించాలని, అందుకే చెట్లను పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణ సంపద హరించి పోతుందని అడవులను ఇంకా పెంచాలని కొన్ని పక్షుల జాతులు కనుమరుగైపోవడం చాలా బాధాకరమని అన్నారు.అదేవిధంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం జరిపే డ్రైడే ఫ్రైడే లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించే విధంగా ప్రజల్లో అవగాహన ఉధృతంగా చేస్తామని తెలియజేశారు .అక్కడి నుండి తదుపరి కార్యక్రమంలో భాగంగా నవాబుపేట ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బంది అందరూ కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. భూగోళం పుట్టుక కోసం జరిగిన పరిణామాలు ఎన్నో అలాంటి భూసంపద తరిగిపోతుంటే మన తర్వాతి తరం వారికి ఎంతవరకు పర్యావరణ సంపదను పదిలంగా అందించగలం అన్న ఆవేదన వ్యక్తం చేశారు.జీవనదులు కల తప్పిపోతున్నాయని, మంచు కరిగిపోతూ సముద్ర మట్టం పెరిగి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. ప్రకృతిని కాపాడినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ప్రకృతి అంటే పంచభూతాలు (భూమి నీరు నిప్పు గాలి ఆకాశం)ప్రకృతి అంటే హరితహారం ప్రకృతి కన్నతల్లి లాంటిదని ధ్వంసం చేయడం శ్రేయస్కరం కాదని పర్యావరణం పరిరక్షించే బాధ్యత యావత్ సమాజం తీసుకోవాలని తెలియజేశారు.వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ మాయలో పడి పచ్చదనం కరువైతుంది అని భూమి పచ్చగా ఉంటేనే జీవరాసులు మనుగడ సాధిస్తాయని సూచించారు.పచ్చదనంలో భాగంగా వన్ బర్త్ వన్ ప్లానిటేషన్ ప్రోగ్రాం నవాబుపేట ఆసుపత్రిలో ప్రారంభించామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీజ.డీపీయంఓ శ్రీనివాస్. యంపీహెచ్ఈఓ రాములు. ఫార్మసిస్టు రాఘవేందర్.శరభ లింగం.అవినాష్ ,వినోద్ ,సువార్త, ఉషారాణి ,హాజీ ,రజిత ,వాహబ్ లక్ష్మమ్మ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో పోటీలకు నాగర్‌కర్నూల్ లక్ష్య అథ్లెటిక్స్ క్రీడాకారులు ఎంపిక



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి పోటీలకు నాగర్‌కర్నూల్ లక్ష్య అథ్లెటిక్స్ క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ రాణా మల్లేష్ ప్రకటనలో తెలిపారు. జూన్ నెలలో జరగబోయే 6 %డ% 7 తేదీలల్లో హనుమకొండలోని %జీఛీ% స్టేడియంలో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ సీనియర్ (పురుషులు, మహిళలు), యూత్, బాలురు బాలికలు కిడ్స్ (అండర్-8,10,12 14, సం,ల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024, మీట్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్-8 విభాగంలో నందకిషోర్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ అండర్-8 విభాగంలో 50 మీటర్స్ లో కనిష్క అండర్- 10 విభాగంలో లాంగ్ జంప్ లో మోక్ష అండర్ -10 విభాగంలో 80 మీటర్స్ లో అమిత్ సంతోష్ చౌహాన్ అండర్ 12 విభాగంలో 100 మీటర్స్ లో అభినవ్ రెడ్డి అండర్ 14 వి భాగంలో 400 మీటర్స్ లో గణేష్ ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ధ్యాన్ చంద్ అసోసియేషన్ గౌర అధ్యక్షులు కళ్ళు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఆణిముత్యాలను తయారు చేస్తున్నారు కోచ్ రాణా మల్లేష్ ను అభినందిస్తూ క్రీడాకారులు ప్రతిరోజు సూర్యోదయానికి ముందే నిద్ర లేస్తామనిగెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తామనితోటి వారితో కలసిమెలసి ఉంటారనితెలిపారు మరియు అసోసియేషన్ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** ఎర్రవల్లి మండల కేంద్రంలోని పలు సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఎర్రవల్లి కూడలిలోని మన గ్రోమోర్, శాంతి సీడ్స్, ఎస్ కే ఎస్ ట్రేడర్స్, వెంకటరమణ ఆగ్రో ఏజెన్సీస్, మన రైతు బజార్, వెంకటేశ్వర ఆగ్రో కెమికల్స్ వంటి సీడ్ షాపు లను సందర్శించి రైతులకు విక్రయిస్తున్న వివిధ రకాల విత్తనాలను పరిశీలించారు. వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి, మిరప, కంది, ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో బ్రాండెడ్ విత్తనాలను అమ్మకాలు చేయాలని టాస్క్ ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను ఆదేశిస్తున్నారు. రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలూకా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో అయూబ్, హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతు బీమా చెక్కును రైతు కుటుంబ సభ్యులకు అందజేశారు. మల్దకల్ పరిధిలోని మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన రైతు టీ నాగేష్ మృతి చెందగా ప్రభుత్వం తరపున రైతు బంధు మంజూరైంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి వేణుగోపాల, కౌన్సిలర్ మురళి, మాజీ మండల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్ హర్షిత శాలినికి అభినందనలు

### - జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ పట్టణానికి చెందిన టి.ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు టీచర్ ఆర్.రమేష్ కుమార్, ఆర్. ఆనందమ్మ దంపతుల కుమార్తె ఆర్.హర్షిత శాలిని నేడు విడుదలైన నీట్ పరీక్షా ఫలితాల్లో 720 మార్కులకు గాను 665 (99.205%) మార్కులు సాధించి జాతీయస్థాయిలో 17352వ ర్యాంకుసాధించింది. బుధవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థిని కలెక్టర్ అభినందించారు %వీదీదీూ% సీటుతో పాటు %ూ××మీూ%లో సీటు సాధించి పేద ప్రజలకు వైద్యసేవలు అందివాలన్నారు తల్లిదండ్రులను అభినందించారు.

## పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు అచ్చంపేట మండలం లింగోటం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ అధికారులు గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తూ బాధ్యతతో నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని కోరుకోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్, యూత్ అధ్యక్షుడు జగదీశ్వర్, అంజి, శ్రీకాంత్, శ్రీను,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే మూలదారం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జి. హెచ్. యం,యం.యన్. ఓ అనిల్ గౌడ్ పంచాయతీరాజ్ ఏఈ మారుతి మాట్లాడుతూ చెట్లు మానవ మనుగడకు మూలధారమని చెట్లు పెంచడం వలన వర్షాలు అధికంగా కురుస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు శాలం పాఠశాల ఉపాధ్యాయులు రాజగోపాల్, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ.. మనందరి బాధ్యత : మాతృభూమి సంస్థ అధ్యక్షులు రమాకాంత్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ మనఅందరి బాధ్యతని మాతృభూమి సంస్థ అధ్యక్షులు రమకాంత్ అన్నారు. అచ్చంపేట పట్టణంలో మాతృభూమి సంస్థ కార్యాలయంలో జూన్ 5 బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ - మనందరి బాధ్యత కార్యక్రమం నిర్వహించారు మాతృభూమి ఫౌండర్ మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కాశన్న యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాన్ని మాతృభూమి తీసుకోవడం అభినందనీయమని అన్నారు. మన ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా పర్యావరణ ప్రేమికులుగా ఉండి మొక్కలను నాటించి పకృతి పరిరక్షణకు పాటుపడినటువంటి నాగారం వెంకటేశ్వరరావు, గంజి చంద్రశేఖర్, గట్టు అశోక్ రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి సాయిబాబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చేసినటువంటి సేవలను గుర్తుచేసుకొని భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించడం కోసం పకృతిని కాపాడేటువంటి బాధ్యత అందరూ తీసుకోవాలని కోరారు. వీరి సేవలను కొనియాడుతూ మాతృభూమి సంస్థ వారు శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది, అలాగే ప్లాస్టిక్ వద్దు పర్యావరణ ముద్దు అనే నినాదంతో గత చాలా సంవత్సరాలుగా మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో కాటన్ క్లాత్ బ్యాగులను తయారుచేసి ఇస్తున్న సంగతి విధితమే బుధవారం అధ్యక్షులు రమాకాంత్ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగులను అందరికీ అందజేయాలనే కార్యక్రమాన్ని ప్రారంభించి, వచ్చినటువంటి వారికి క్లాత్ బ్యాగులను, మొక్కలను అందజేశారు, నిస్వార్ధంగా సమాజ హితం కోసం చేసే ఇలాంటి కార్యక్రమాలు మాతృభూమి సంస్థ ద్వారా నిర్విరామంగా కొనసాగాలని ఆహ్వానితులు పెద్దలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి మహిళలు మాతృభూమి ఆఫీస్ ఇంచార్జి చెన్నకేశవులు, శ్రీ ప్రసాద్,ట్రైనర్స్ చంద్రకళ, నస్రిన్ వివేకవర్ధన్ విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : లింగాల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ శివ శంకర్



**లింగాల, మేజర్ న్యూస్:** వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని లింగాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ శివశంకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరమవుతాయని అన్నారు.వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వానకాలంలోనే సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని కాబట్టి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ గ్రామాలలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు పర్యటించి ప్రజలకు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు పాటించే సూచనలు సలహాలు ఇవ్వమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. దోమలు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పెంట కుప్పలు లేకుండా చూడాలని, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. ఇంటి పరిసరాలలో పాత డబ్బాలు, కుండీలు, వాడి పడేసిన కొబ్బరి బొండాలు లో నీరు నిల్వ ఉండి దోమలకు స్థావరాలుగా మారే ప్రమాదం ఉంది కనుక ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని చెప్పారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వివిధ రకాల వ్యాధులు వాటి లక్షణాలు అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో ప్రజలకు వివరిస్తున్నట్లు వెల్లడించారు.

## రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఏఓ అనిల్ కుమార్





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలం లో బుదవారం రోజు నాగపూర్,రేవల్లి, చెన్నారం, కేశంపేట గ్రామాలలో ఉన్న విత్తన విక్రయ దుకాణాల ను మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా విత్తన డీలర్లకు పలు సూచనలు చేయడం జరిగింది.రైతుల కు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి.కల్తీ, నకిలీ విత్తనాలు తేది మారిన విత్తనాలు విక్రయించారదు. విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా దుకాణదారుడు రసీదు ఇవ్వాలి.రసీదు ఇవ్వకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోని కేసు నమోదు చేస్తామన్నారు. విత్తనాల ధర నిర్ణయించిన దాని కన్నా ఎక్కువ విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయి. విత్తనాల అమ్మకుండా మండలంలో రైతులకు ఎక్కడ కూడా కృత్రిమ విత్తనాల కొరత సృష్టి%శీ%చరాదు.అలా చేస్తే వారిపైనా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని.విత్తనాల సంచు(ప్యాకెట్)లపై ఆయా కంపెనీల లేబుల్, ప్యాకింగ్ లు సరిగ్గా లేని విత్తనాలు, కుల్ల విత్తనాలు గనుక విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయి. బి టీ-3 పత్తి విత్తనాల విక్రయానికి భారత ప్రభుత్వం అనుమతి లేదు కాబట్టి డీలర్లు ఎక్కడ కూడా బి టీ-3 పత్తి విత్తనాలు రైతులకి విక్రయించరాదు.ఈ తనికి లో %ూూ% అనిల్ కుమార్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ జగదీష్, మండల గిర్దావర్ (ఆర్, ఐ) శంకర్ ఉన్నారు.

## జీవన విధానాలు మార్చుకుందాం-పర్యావరణాన్ని కాపాడుకుందాం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ







**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ. అట్టి కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ.. జీవన విధానాలు మార్చుకుందాం పర్యావరణాన్ని కాపాడుదాం పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఉపరజీవన విధానాలను మార్చుకుని..కునారిల్లుతూన్న పర్యావరణానికి ఊపిరి పోద్దామని సూచించారు.మనిషి రోజురోజుకు తన జీవన విధానాన్ని మార్చుకుంటూ పోతున్నాడని దీంతో పర్యావరణం కునారిల్లుపోతోందని ఇప్పటికైనా ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సని అసవరం ఉందన్నారు. క్షీణ దశకు చేరుకుంటున్న మన పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు చేపడుతున్న రక్షణ చర్యలను మరింత తీవ్రతరం చేయాలని కాలుష్యాన్ని నివారిద్దాం అని సూచించారు. పర్యావరణానికి హాని చేయని జీవన విధానాలను అలవర్చుకుందామని, మన పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆవాసయోగ్యమైన భూమండలాన్ని అందిద్దాం” అని గాలి, నీరు, నిప్పు, ఆకాశం, భూమి పంచభూతాలు.. ప్రకృతికి మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని అంతకంటే బాగా చూసుకుంటుంది. మిగిలిన జీవరాసులకూ సమాన హక్కు ఉన్న ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుంది. ప్రకృతిని ప్రేమిస్తూ.. పర్యావరణాన్ని రక్షిస్తూ.. ముందుకు సాగితే, ప్రకృతి మన భవిష్యత్ తరాలకు సాయం చేస్తుంది. వాతావరణ సంక్షోభం మన జీవితాల్లో కొన్ని కోలుకోలేని మార్పులకు గురిచేస్తోంది. ప్రకృతి విపత్తుల ప్రమాదాలతో హెచ్చరిస్తోంది. అయినా మనం పర్యావరణం కోసం ఆలోచించకపోతే మనిషి తన గొయ్యి తానే తవ్వకున్నట్లుగా అవుతుందని. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం అటవీ నిర్మూలన, ప్లాస్టిక్ వ్యర్థాలు వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకమైన పరిష్కార మార్గాలను అన్వేషిచాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ జిల్లా కోర్టు సిబ్బంది, న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ చిన్న తాండ గ్రామానికి చెందిన సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ వైద్య చదువు కోసం ఆర్థిక సహాయం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి గారు , విక్రమ్ సింహారెడ్డి రూ. 10వేలు చొప్పున మొత్తం రూ. 70 వేలు విద్యార్థి సంతోష్ నాయక్‌కు ఆర్థిక సాయం అందజేశారు. మంచిగా చదువుకొని మీ గ్రామానికి, తల్లిదండ్రులకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషిచేసి భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు విద్యార్థి ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - ప్రిన్సిపాల్ హరిబాబు




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హరిబాబు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడమే కాకుండా, వాటిని కాపాడుకోవలన్నారు. తద్వారా భవిషత్తు తరాలకు భూతాపం లేని పర్యావరణాన్ని అందించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో అధ్యాపక బృందం వివిధ మొక్కలను నాటారు. ఈ కార్య క్రమంలో తెలుగు అధ్యాపకులు నాగభుషణం, హరిబాబు, శ్రీనివాస్, వినోద, ఎల్లసామి, సురేష్, సుబ్రహ్మణ్యం, మాధవి, సునీత, జీవేంద్రుడు తదితర అధ్యపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతం కోసమే బడిబాట : ఎంపిడిఓ శ్రీనివాసరావు



**వీపనగండ్ల. మేజర్‌న్యూస్:** బడిఈడు కలిగి బడి మానేసిన పిల్లలను చదుకునేలా చేసి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకే బడిబాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎంపిడిఓ శ్రీనివాసరావు. ఎంఈఓ లక్ష్మణ్నాయక్ అన్నారు. బుధవారం వీపనగండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో బడిబాట కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు మహిళా సంఘాల మహిళలు సిఆర్పీలు బడిబాట కార్యక్రమంలో భాగస్వామయులై బడిఈడు పిల్లలు బడిలో ఉండేలా చూసి ప్రభుత్వ బడులపై ప్రజల్లో నమ్మకం కలిగేలా విద్య భోదన జరిగేలా చూడాలన్నారు. ఈ నేల 6నుండి19వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎపిఎం బుచ్చన్న. ఐసీడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి. లక్ష్మినారాయణమ్మ. సిసిలు. అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మెన్లు. సిఆర్పీలు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మొక్కల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. ఆయన బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మిషన్ అమృత్ సరోవర్లో ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించి ప్రజలందరికీ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివ శంకర్ గౌడ్ టి ఏ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణన్ని పరిరక్షించుకుందాం

### - రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ ,వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. స్వార్థపూరిత ప్రయోజనాల కోసం చెట్లను నరికి వేయడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్ వలన భూమిపై అత్యధిక వేడి వాతావరణం ఏర్పడుతుందని దీనివల్ల జీవజాతికి ప్రాణ సంకటం ఏర్పడి జీవుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సఖి సెంటర్ సీఏ కవిత, ఇండియా లిటరసి ప్రాజెక్ట్ సిబ్బంది శ్రీలక్ష్మి, కైలాస్ సత్యర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది ఆల్విన్ పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షించుకుందాం

### - రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి - కరపత్రం విడుదల
### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నందిపేట భాస్కర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు – సవాలు అనే అంశంపై హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రు చౌరస్తాలో బుధవారము కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నందిపేట భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా పార్లమెంట్లో యూపీఏ ప్రభుత్వానికి హెూమ పక్షాలు మద్దతు ఇవ్వడం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 100 రోజుల పనిని గ్యారంటీ చేస్తూ చట్టం చేశారన్నారు దీన్ని సాధించిన ఘనత హెూమ పక్షాలది వ్యవసాయ కార్మిక సంఘాలదని కొనియాడారు మన రాష్ట్రంలో 54 లక్షల జాబ్ కార్డులు కూలీల పేర్లు నమోదు చేసుకున్నారన్నారు కనిపించడం లేదని అదేవిధంగా గ్రామపంచాయల ద్వారా మంచినీళ్లు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ కనీస వసతులు కూడా కల్పించలేని దుస్థితి ఉందన్నారు గతంలో మెట్ల ద్వారా పని బాగా జరిగినా మేట్లను తొలగించి 300 మందికి ఆన్లైన్లో విధానాన్ని కొనసాగించి రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు దీనివలన కూలీలకు మెట్లకు పని భారం పెరిగి తగిన పనికి కనీస వేతనం కూడా ఇవ్వకుండా ఉపాధి హామీ చట్టాన్ని కలగ్రాస్తుందని వేశారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు మరియు తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం సమస్యలు పరిష్కరించడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు ముఖ్య హద్దులుగా సదస్క హాజరవుతారని తెలిపారు ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మన కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ సిఐటియు కార్మికులు బందారు హుస్సేన్ అమాలి కూలీలు వెంకటయ్య రాముడు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల, మేజర్ న్యూస్:** మొక్కల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మండల పరిధిలోని అవుసలికుంట, దారారం గ్రామాల లోని అమృత సరోవర్ ల దగ్గర మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించి ప్రజలందరికీ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతుగా మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలన్నారు. చెట్లను మనం పెంచితే అవి మనం జీవించడానికి ఆయుష్షుని ఇస్తాయని అన్నారు. జీవరాశి, మానవాళి మనుగడకు మూల కారణమైన పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, విధిగా మొక్కలు నాటి భావితరాలకు బంగారు భవిత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కర్ణనాయక్ ,ఈజీఎస్ ఏపీవో ఇమామ్ అలీ, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చంద్రయ్య, బాలమణి పాల్గొన్నారు.

# మహిళల సాధికారతతో సమాజాభివృద్ధి

### - బాల్యవివాహాలను నిర్మూలిద్దాం - జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మహిళల సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని అందరం కలిసి కట్టుగా మూఢనమ్మకాలను, బాల్య వివాహాలను, బాల కార్మిక విధానాన్ని నిర్మూలిద్దామని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వట్టిపల్లి గ్రామంలో "బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై" పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. అదేవిధంగా బాలికల చదువుతూనే అంతరాలు రూపుమాపి సమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు ,మేటు శివ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం



**దామర్‌గిద్ద, మేజర్‌న్యూస్:** బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్నాసాగర్ గ్రామంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలని అందుకు ప్రజలు పూర్తి బాధ్యత తీసుకోవాలని, ప్లాస్టిక్ నకు బదులుగా సహజమైన, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలని గ్రామాన్ని, జల వనరులను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచుకోవాలని ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా నిర్మూలించే ఆలోచన ప్రచారంలో ఇతరులు కూడా పాటించే విధంగా వారికి అవగాహన కల్పించడానికి తమవంతు భాగస్వామ్యాన్ని అందించడానికి కృషి చేయాలని గ్రామ పంచాయతి కార్యదర్శి మహిపాల్ గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి ప్రజలతో కలిసి మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో ఫిల్డ్ అసిస్టెంట్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి బాధ్యత



**కృష్ణ మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని ఖాన్‌దోడ్డిలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణం కాపాడేందుకు మొక్కలునాటి వాటిని పరిరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ.శేఖర్, ఉపాధ్యాయులు, ఎన్.శివరాజ్, పీ.రాఘవేంద్ర, మధ్యాహ్న భోజన, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న వడ్డమాన్‌లో బస్సులు ఆపాలి

### - రిక్వెస్ట్ బస్సు స్టాప్ బోర్డు ఏర్పాటు



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్నచింతకుంట మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామములో శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల కమాన్ దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపాలని ఎంపిటిసి. వట్టెం. స్వప్న శివ కుమార్ గ్రామస్తులతో కలిసి రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో అమరేష్, నాగరాజు ,అర్జున్, బోరింగ్ శ్రీను, చంద్రన్న, జూ.శ్రీను, దయనందు, రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ అవార్డును అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. శ్రీనివాస్




**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి గ్రీన్ ఛాంపియన్ అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాదులోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆడిటోరియంలో నిర్వహించారు. ఇందులో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గ్రీన్ ఛాంపియన్ అవార్డు ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. శ్రీనివాస్ తెలంగాణ పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పచ్చదనం, పరిశుభ్రత, మొక్కల పెంపకం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, పర్యావరణంపై అవగాహన, కాలుష్య నియంత్రణ లాంటి పద్ధతులు విజయవంతంగా అమలు పరుస్తున్నందుకు ఈ అవార్డు దక్కింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ... కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, ఎన్. సి.సి కెడేట్లు లు, సిబ్బంది అందరూ తమ వంతు కృషి చేస్తున్నందు వల్ల ఈ అవార్డు దక్కిందని, దీనివల్ల కళాశాలకు మంచి గౌరవం దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, పరిశ్రమలు, వాణిజ్య ఫెడరేషన్ ప్రెసిడెంట్ జయదేవ్, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ విజయలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ అధికారి రామకృష్ణమూర్తి పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం





**పెంట్లవెల్లి, మేజర్‌న్యూస్:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో ఈరోజు ఎంపీడీవో ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవానీ పురస్కరించుకొని జటప్రోలు గ్రామంలో అమృత సరోవర్ లో దగ్గర చాపల కేంద్రం రోడ్డు ఇరువైపుల మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు ఎంపీడివో ప్రసన్న కుమారి మాట్లాడుతూ ఆక్సిజన్ పెరగాలంటే మొక్కలు నాటాలి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ఒక మొక్క అయినా నాటాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్న కుమారి ,ఏపీఓ మోహన్ కృష్ణ , టెక్నికల్ అసిస్టెంట్ రవి, పంచాయతీ కార్యదర్శి మరియు వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సామరస్య పూర్వకంగా కేసులను రాజీ చేసుకునేందుకు అవకాశం



**గద్వాల మేజర్ న్యూస్:** కక్షిదారులు ఏళ్ల తరబడి తమ కేసులతో కోర్టులు చుట్టు తిరగకుండా రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. కుశ తెలిపారు. బుధవారం గద్వాలలోని న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 8న జిల్లాలోని గద్వాల, అలంపూర్ న్యాయస్థానాల్లో హైకోర్టు ఆదేశాల మేరకు రెండవ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భార్య భర్తల, భూ తగాదాలు, గృహహింస, డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్, ఇన్సూరెన్స్, తదితర రాజీ పడదగ్గ కేసులు అన్నింటిని లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అన్నారు. జిల్లాలో ఇలాంటి 1504 కేసులను గుర్తించి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. 2000 పైగా కేసులు వచ్చినా పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గత అదాలత్ లో జిల్లాలో 3060 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. కక్షిదారులు సమయం, కోర్టు ఫీజులు ఆదా చేసుకోవడానికి లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు. మర్యాదకరంగా, సామరస్య పూర్వకంగా కేసులను రాజీ చేసుకునేందుకు అవకాశం ఉన్నందున కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## పోల్కంపల్లి గ్రామంలో ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సా శిబిరం

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారి ఆధ్వర్యంలో కంటి శుక్లం శస్త్ర చికిత్సా శిబిరాన్ని చీమర్ల నరేందర్ రెడ్డి బీరం శ్రీకాంత్ రెడ్డిఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బుధవారం తెలిపారు. ఇట్టి చికిత్స శిబిరాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి శిబిరాన్ని ఈనెల ఎనిమిదవ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 1:00 వరకు శిబిరం నడుస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కంటి శుక్లం ఉన్నవారికి కంటి ఆపరేషన్ చేయనున్నట్టు తెలిపారు. చికిత్స కు వచ్చిన వారికి ఆపరేషన్ తోపాటు కంటి అద్దాలు మందులు ఉచితంగా ఇవ్వబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చికిత్సకు వచ్చే ముందు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు.



## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి





**మిడ్జిల్ మేజన్ న్యూస్ :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బోయిన్పల్లి గ్రామానికి చెందిన బీర్ల శ్రీధర్ 29 సోమవారం సాయంత్రం పొలం దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ పీసు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు అక్కడ ఉన్న గొర్రెల కాపరి గమనించి గ్రామస్తులకు తెలిపారు విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే మరణించాడని గుర్తించారు తన భర్త మరణించాడని తెలవగా భార్య కుటుంబ సభ్యులు బోరున విలపించారు తమ్ముడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు.

# పెరపళ్ళలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం



**నారాయణపేట, మేజర్ న్యూస్:** బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెరపళ్ళ గ్రామంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతి అధికారులు గ్రామ ప్రజలకు పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలని అందుకు ప్రజలు పూర్తి బాధ్యత తీసుకోవాలని గ్రామ పంచాయతి కార్యదర్శి ఆంజనేయులు గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అంతకు ముందు మండల పరిషత్ అధికారి బాలాజీ మాట్లాడుతూ ప్లాస్టిక్ నకు బదులుగా సహజమైన, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలని అదేవిధంగా గ్రామాన్ని, జల వనరులను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచుకోవాలని ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా నిర్మూలించే ఆలోచన ప్రచారంలో ఇతరులు కూడా పాటించే విధంగా వారికి అవగాహన కల్పించడానికి తమవంతు భాగస్వామ్యాన్ని అందించడానికి కృషి చేయాలని తెలియజేసి కొన్ని మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్ఐఆర్డి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

# జిల్లా ఓబిసి, మండల యువమోర్చా తరపున డీకే అరుణకు ప్రత్యేక శుభాకాంక్షలు

## -ఓబిసి మోర్చజిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు



**దామరగిద్ద మేజర్న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి డీకే అరుణ గెలుపుకోసం కృషి చేసి, మండలం నుండి బిజెపి కి లీడ్ ఇవ్వడం చాలా గర్వకారణమని ఓబీసీ,దామరగిద్ద మండల యువమోర్చా నాయకులు అంజనేయులుగౌడ్ అన్నరు అరుణమ్మ గెలుపుకోసం కృషి చేసిన మండల ప్రజానీకానికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే రోజుల్లో నారయణపేట స్థానిక నియోజకవర్గ భాజపా అభ్యర్థి రతంగ్ పాండు రెడ్డి అన్నగారి గెలుపు కోసం కృషి చేయాలని ఆశ భవం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాములు, తిరుపతి గౌడ్,అప్పలపాకిరప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ సరోవర్ కార్యక్రమం పై అవగాహన



**వనపర్తి రూరల్, మేజర్న్యూస్:** మండల పరిధిలోని సవాయి గూడెం గ్రామంలో డిఆర్డిఓ నాగేంద్రం అమృత్ సరోవర్ కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ చెరువులు, కుంటలలో నీటి నిలువ పెంచుకునే విధంగా పనులను చేసినట్లయితే భవిష్యత్తులో భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మొక్కలను కూడా నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘువ, ఎపీడీ సుల్తాన్ ,ఏపీవో సుకన్య, ఈసీ భాస్కర్, పంచాయతి కార్యదర్శి రెహానా ,ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎంపి మల్లురవికి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించిన జోగులాంబ గద్వాల్ జిల్లా ఓటరు మహాశయులందరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ. గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మల్లురవి ని హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంటసింగిల్ విండో డైరెక్టర్ పెదొడ్డి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆర్ తిరుమలేష్, మిల్లు వీరన్న, బోరుబండి వీరన్న, కొండపల్లి ఈశ్వర్, గంజి రాములు, క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎల్వోసిని అందజేసిన ఏఐసిసి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మనపాడు మండల పరిధిలోని కనుకుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి హైదరాబాదులోని మునిసి హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీతో బాధపడుతున్నారు. మూడు లక్షల రూపాయలు ఎల్ఓసిని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలం అధ్యక్షులు శనగపల్లి రుక్మానందారెడ్డి .డిసిసి జనరల్ సెక్రెటరీ సతీష్ రెడ్డి .పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలోలయన్స్ క్లబ్ సేవా భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం కందూరి రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో పన్నెండు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం చేయబడింది అని సర్వేంద్రియానం నయనం ప్రధానం చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు మక్తల్ నియోజకవర్గంలో పదకొండువందల మందికి చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లప్ ఆఫ్ మక్తల్ బీమా దక్కింది,ఈ శిబిరంలో డాక్టర్ ప్రమోద్ నూటపది మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా అరవై మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ యం.వాదిరాజ్, డిస్టిక్ చైర్పర్సన్ చంద్రకాంత్ గౌడ్, డిస్టిక్ చైర్ పర్సన్ వి నరేందర్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డి.వీ చారి, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్, లయన్ ఏ సత్యనారాయణ, లయన్ సాయి రమణ, లయన్ జి శరణప్ప పాల్గొన్నారు.

# బిఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ, మేజర్న్యూస్:** మండలంలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని ఎంపీడీవో ఇసాకుసేన్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి ఎమ్మార్సీ భవణంలో ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపీడీవో ఇసాక్ హుసేన్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12న పాఠశాలలు పునః ప్రారంభం అవుతుండడంతో ఆయా పాఠశాల్లో విద్యార్థులకు తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లతో పాటు కిటికీలు, తలుపుల మరమ్మతులు, తదితర మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలకు సూచించారు. మండలంలో 18 అమ్మ ఆదర్శ పాఠశాలలు ఎంపికయ్యాయని తెలిపారు. మౌళిక వసతులకోసం ప్రతి పాఠశాలకు రూ.25 వేలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రెండుమూడు రోజుల్లో పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని ఎచ్ఎంలకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్నాయక్, పీఆర్ఎఈ మౌనిక, ఆయా పాఠశాలల ఎచ్ఎంలు పాల్గొన్నారు.చేయించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# ఊయల చీరే ఉరితాడయ్యింది





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్.** ఉయ్యాల చీర ఉరితాడుగా మారి చిన్నారి మృతి చెందిన ఘటన బుధవారం చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలో చోటుచేసు కుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొల్ల కురుమూర్తి, శైలజ దంపతులకు అనూష( 11) వనపర్తి జిల్లా ఆత్మకూరు లోని ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతుంది.బుధవారం ఉదయం ఇంటిముందు సజ్జాకు చిరతో వేసిన ఉయ్యాలను ఊగేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు చీర గొంతుకు బిగిసుకోగా దీనిని గమనించిన తల్లి భర్తకు విషయాన్ని తెలిపింది .చుట్టుపక్కల వాళ్ళు పాపను అమరచింతలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు.దీంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు. అనూష మరణించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ




**ఐజ.మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నౌరోజి క్యాంప్, ఉత్తనూరు పాఠశాలల హెచ్ఎంలకు పాఠశాల విద్యార్థులకు కోసం మండల విద్యాధికారి నర్సింలు మరియు మండల తాసిల్దార్ జ్యోతి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఎంతో అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు ముఖ్యంగా ఎలాంటి ఫీజు లేకుండా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు దుస్తులు తదితర సామాగ్రి అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు భద్రయ్య, సర్వేశ్రాచారి, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఈఓ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ కోరారు బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశాలలో హాల్లో బడిబాట కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎం లకు అంగన్వాడీ టీచర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు పంచాయతీ సెక్రెటరీలకు వివరించారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ మధ్యాహ్న భోజనము వంటి సౌకర్యాలు కల్పిస్తున్నమని తల్లిదండ్రులకు వీటి గురించి వివరించి చెప్పాలని తెలిపారు బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రతిరోజు ప్రతి గ్రామంలో అధికారులు తోపాటు పాఠశాల కమిటీ చైర్మన్ లు ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు ఎంపీడీవో శంకర్ హెచ్ఎం రమాకాంత్ ఉన్నారు.

## ఈ నెల 6,7వ తేదీల్లో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్ 6, 7వ తేదీల్లో జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి యాదయ్య బుధవారంప్రకటనలో తెలిపారు. 6వతేదీన ఉదయం 3,4వ స్థాయి సంఘం సమావేశాలు, మధ్యాహ్నం 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూన్ 7వ తేదీన ఉదయం 11 గంటలకు 1,7 అదేరోజు మధ్యాహ్నం 6వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశాలకు సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఇరిగేషన్ ఈఈ కి ఫిర్యాదు చేసిన కౌన్సిలర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని కుమ్మరి కుంట కల్వర్టు కాలువను ఆక్రమించుకొని కొందరు వెంచర్ ఏర్పాటు చేశారని పేర్కొంటూ ఏడోవ వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసు బుధవారం ఇరిగేషన్ ఈ ఈ శ్రీకాంత్ కు ఫిర్యాదు చేశారు. కల్వకుర్తి పట్టణం రఘుపతి పేట రోడ్డులో ఉన్న ప్రధాన రహదారి అనుసరించుకొని ఉన్న సర్వేనెంబర్ 760 లో కొందరు వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ వెంచర్ భూమిలో నుండి పారుతున్న కాలువను వెంచర్ లో కలుపుకున్నారని శ్రీనివాసులు ఫిర్యాదులో పేర్కొన్నారు, దీనిపై అధికారులు విచారణ చేపట్టాలని, కాలువ ఆక్రమించుకున్న వెంచర్ నిర్వాకులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ఈ ఈ వెంచర్ పై పున: పరిశీలన చేస్తానని తెలిపినట్లు శ్రీనివాసులు పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలను నాటాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాలలోని కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో అటవీ శాతం చాలా తక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ మొక్కలను నాటి, సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతి మన భవిష్యత్తరాలకు మేలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని, చెట్లను కాపాడుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని కూడా నివారించాలని, పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితే భావి తరాలకు మేలు చేసినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, ఇంజనీర్లు నితీష్ రెడ్డి, ప్రహర్ణి, కృష్ణ, మెప్మా సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు





**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** బుధవారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి. రాజేష్ బాబు జిల్లాలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఖైదీ లకు అందిస్తున్న ఆహార పదార్థాలను, వంట రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. కూరగాయలు, బియ్యం ,నిత్యవసర వస్తువులను, తనిఖీ చేశారు స్టోర్ రూమ్ మరియు బాత్రూంలను పరిశీలించారు. జైలులోని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలన్నారు .లైబ్రరీని సందర్శించి ఖైదీలకు సరిపడా పుస్తకాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ జైల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి సబితా, జైలు సిబ్బంది కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి కృషి చేయండి : జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జాతీయ లోక్అదా లత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేందుకు పోలీసులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత సూచించారు. వనపర్తి లోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తితో సమావేశమయ్యారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జాతీయ లోక్అదాలత్‌ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్నట్టు తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కోర్టు ఫీజులు, సమయం వృథా కావన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ఈనెల 8వ తేదీన వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున ,జాతీయ లోకాదళత్ సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరు వర్గాల వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని , రాజీమార్గం రాజమార్గం అని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా పోలీస్ సిబ్బందికి సూచించారు. న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోకాదాలత్ సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజి శాతం పెంచాలని సూచించారు.

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై బుధవారం ఉదయం ఐ.డి.ఒ.సి లోని సమావేశ మందిరంలో ఎగ్జాం చీఫ్ సూపరింటెండెంట్, పరీక్ష పరిశీలకుల కు ఇచ్చిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు నిబంధనల్లో సూచించిన ప్రతి పదాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఏ ఒక్క చిన్న తప్పు జరగడానికి వీలు లేకుండా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈసారి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్నందున ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ సజావుగా నిర్వహించాలని సూచించారు. సి.సి కెమెరాలు సరైన చోట పెట్టించడం, అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకోవడం, బెంచీలు, తాగు నీరు , మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ,చీఫ్ సూపరింటెండెంట్‌లకు ప్రొజెక్టర్ ద్వారా పరీక్షల నిర్వహణ, నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, చీఫ్ సూపరింటెండెంట్ లు, అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456